**GDC- GAJAPATHINAGARAM**

**NEWS LATER -MARCH-2026**

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**మీ24న్యూస్, మార్చి - 08** గజపతినగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది.కళాశాలలోని Women Empowerment Cell మరియు NSS ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రావాడ సత్యనారాయణ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు.మహిళలకు సమాన హక్కులు,అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని, విద్య ద్వారా మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో Women Empowerment Cell కోఆర్డినేటర్ డాక్టర్ జి. విజయ దుర్గ మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా స్వావలంబన సాధించగలరని, మహిళల ప్రతిభను ప్రోత్సహించే కార్యక్రమాలను కళాశాలలో మరింతగా నిర్వహిస్తామని తెలిపారు.అలాగే కోఆర్డినేటర్ ఎన్. శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళా సాధికారతకు యువత ముందుండాలని,మహిళల గౌరవం మరియు భద్రత కోసం సమాజం మొత్తం కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఎం.శ్రీనివాసరావు,డాక్టర్ డి.ఎస్.మాధవ రావు,సుగుణ కుమారి,జె.షర్మిల రాణి, మోహనరాజు,NSS కోఆర్డినేటర్ వి.భాను ప్రసాదరావు, ఎస్.ఈశ్వరరావు,అచ్యుతరావు, అచ్చంనాయుడు,దామోదర్, ఈ.శ్రీనివాసరావు,కె.పైడిరాజు,లావణ్య,ఉమా,స్వాతి,స్వర్ణ మరియు విద్యార్థులు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొనడం జరిగింది.


INTERNATIONAL
WOMENS DAY
GOVERNMENT DEGREE COLLEGE
GAJAPATHINAGARAM
GOVERNMENT DEGREE COLLEGE
GAJAPATHINAGARAM
జాతీయ సేవా పథకం
NSS UNITS 1 & 2


INTERNATIONAL
WOMENS DAY
GOVERNMENT DEGREE COLLEGE
GAJAPATHINAGARAM
జాతీయ సేవా పథకం
NSS UNITS 1 & 2


INTERNATIONAL
WOMENS DAY
"Give To Gain"
GOVERNMENT DEGREE COLLEGE
GAJAPATHINAGARAM
Women Empowerment Cell
GOVERNMENT DEGREE COLLEGE
GAJAPATHINAGARAM
జాతీయ సేవా పథకం
NSS UNITS 1 & 2

**GDC- GAJAPATHINAGARAM**

**NEWS LATER -MARCH-2026**

# గజపతినగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల కరపత్రము విడుదల



**మీ24న్యూస్, మార్చి - 13** 2026–27 విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ డిగ్రీ కళాశాల గజపతినగరంలో అడ్మిషన్ల కరపత్రాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రావాడ సత్యనారాయణ గారు విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో B.Sc కెమిస్ట్రీ-ఫిజిక్స్,B.Sc కంప్యూటర్ సైన్స్- మ్యాథ్స్ ,B.Sc బోటనీ- జువాలజీ,B.A పొలిటికల్ సైన్స్- ఎకనామిక్స్,B.Com (కామర్స్),B.Com కంప్యూటర్ అప్లికేషన్స్ వంటి కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు ఎవరైనా ఈ కోర్సుల్లో అడ్మిషన్ పొందవచ్చని తెలిపారు. ముఖ్యంగా అడ్మిషన్ ఫీజు పూర్తిగా ఉచితము అని, ఈ అవకాశాన్ని అర్హత ఉన్న ప్రతి ఒక్క విద్యార్థిని,విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.అలాగే బీసీ,ఎస్సీ,ఎస్టీ విద్యార్థిని విద్యార్థులకు వేర్వేరు ఉచిత హాస్టల్ సౌకర్యం కూడా అందుబాటులో ఉందని తెలిపారు. కళాశాలలో విశాలవంతమైన ఆట స్థలం ఉండి క్రీడాకారులకు రాష్ట్ర మరియు జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనే అవకాశాలు కల్పించబడతాయని పేర్కొన్నారు. కళాశాలలో విద్యార్థులకు విద్యతో పాటు పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, మరియు ఉపాధి అవకాశాలపై మార్గదర్శక కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. అదనంగా ఎన్.ఎస్.ఎస్ (NSS) స్పెషల్ క్యాంపుల ద్వారా విద్యార్థుల్లో సేవాభావం, సామాజిక బాధ్యతా భావం పెంపొందించడానికి వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించబడతాయని వివరించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసరావు,ఐక్యూఏసీ (IQAC) కోఆర్డినేటర్ డి.ఎస్.మాధవరావు,మోహనరాజు, ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్లు ఎం.శ్రీనివాసరావు,వి.భాను ప్రసాదరావు మరియు కళాశాల అధ్యాపకులు,సిబ్బంది పాల్గొన్నారు.









**GDC- GAJAPATHINAGARAM**

**NEWS LATER -MARCH-2026**

# ఘనంగా ప్రపంచ జల దినోత్సవం



**మీ24న్యూస్, మార్చి - 24** ప్రపంచ జల దినోత్సవాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గజపతినగరంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రావాడ సత్యనారాయణ గారు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ రావాడ సత్యనారాయణ గారు మాట్లాడుతూ జల దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను విశదీకరించారు. ప్రపంచవ్యాప్తంగా తాగునీటి కొరత రోజురోజుకు పెరుగుతోందని, నీటి వనరుల పరిరక్షణ లేకపోతే భవిష్యత్తులో తీవ్రమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ నీటిని వృధా చేయకుండా సంరక్షించుకోవాలని, వర్షపు నీటి నిల్వ (Rainwater Harvesting) విధానాలను అమలు చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో భూగర్భ జలాల స్థాయిని పెంచడానికి చెట్ల పెంపకం, చెరువుల పరిరక్షణ వంటి చర్యలు అత్యవసరమని తెలిపారు. విద్యార్థులు సమాజంలో నీటి సంరక్షణపై అవగాహన కల్పించే దూతలుగా మారాలని పిలుపునిచ్చారు.వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ డి.ఎస్. మాధవరావు గారు మాట్లాడుతూ జల చక్రం (Water Cycle) ప్రకృతి సమతుల్యతలో ఎంతో కీలకమని వివరించారు. వర్షాలు తగ్గిపోవడానికి అడవుల నరికి వేయడం, కాలుష్యం వంటి కారణాలు ప్రధానమని తెలిపారు. నీటి వనరులను కాపాడటానికి చెట్లు నాటడం, పర్యావరణ పరిరక్షణ చర్యలు చేపట్టడం ఎంతో అవసరమని చెప్పారు. వ్యవసాయంలో నీటి సద్వినియోగం, డ్రిప్ ఇరిగేషన్ వంటి ఆధునిక పద్ధతులను ఉపయోగించడం ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించవచ్చని సూచించారు. నీటి కాలుష్యాన్ని నివారించేందుకు పరిశ్రమలు మరియు గృహ స్థాయిలో సరైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ జల దినోత్సవం ఒక అవగాహన దినంగా మాత్రమే కాకుండా కార్యాచరణకు దారితీసే రోజుగా భావించాలన్నారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గ్రామాల్లో, పట్టణాల్లో నీటి సంరక్షణపై ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రతి ఇంటిలో నీటి వినియోగాన్ని నియంత్రించడం, వృథాను నివారించడం, పునర్వినియోగం (Reuse) పద్ధతులను పాటించడం ద్వారా పెద్ద మార్పు తీసుకురావచ్చని తెలిపారు. భవిష్యత్ తరాలకు తగినంత నీరు అందించాలంటే మనం ఇప్పుడే బాధ్యతగా వ్యవహరించాలన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఎం.శ్రీనివాసరావు, సుగుణ కుమారి,జె షర్మిల రాణి, మోహనరాజు,డాక్టర్ శాంతి ప్రియ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వి.భానుప్రసాద రావు, ఎస్.ఈశ్వరరావు,సిహెచ్ అచ్యుతరావు, దామోదర్,లావణ్య, ఉమా, పైడిరాజు, శ్రీనివాసరావు, సూరీడమ్మ, కృష్ణ మరియు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది













**GDC- GAJAPATHINAGARAM**

**NEWS LATER -MARCH-2026**

# ఘనంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమం



**మీ24న్యూస్, ఏప్రిల్ - 02** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గజపతినగరంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలకు సంబంధించిన మార్గదర్శకాలు అనుసరించి అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రావాడ సత్యనారాయణ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ, స్వచ్ఛత మన జీవితంలో ముఖ్యమైన భాగమని, స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడానికి విద్యార్థులు, సిబ్బంది కలిసి పనిచేయాలని సూచించారు.ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత మరియు ప్రజల్లో అవగాహన పెంపొందించడంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. గ్రామాలు, పట్టణాల్లో స్వచ్ఛతపై అవగాహన కల్పించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.






**GDC- GAJAPATHINAGARAM**

**NEWS LATER -MARCH-2026**

# ప్రపంచ కవితా దినోత్సవం (WORLD POETRY DAY) ఘనంగా నిర్వహణ



**మీ24న్యూస్, మార్చి - 23** గజపతినగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంగ్లీష్ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ కవితా దినోత్సవం (World Poetry Day)ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి కవిత్వ ప్రాధాన్యత, ఇంగ్లీషు భాష యొక్క ప్రాముఖ్యత, సాహిత్య విలువలు గురించి విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రావాడ సత్యనారాయణ గారు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంగ్లీషు భాష ప్రపంచవ్యాప్తంగా కమ్యూనికేషన్‌కు ముఖ్యమైన మాధ్యమమని, కవిత్వం ద్వారా భాషపై పట్టు పెంపొందించుకోవచ్చని తెలిపారు. కవిత్వం అనేది భావోద్వేగాలను అద్భుతంగా వ్యక్తపరచే కళారూపమని, ఇంగ్లీషు కవితలను అధ్యయనం చేయడం ద్వారా విద్యార్థులు భాషా నైపుణ్యాలను మెరుగుపరచుకోవడంతో పాటు సృజనాత్మకతను పెంపొందించుకోవచ్చని సూచించారు. సమాజంలోని భావాలను సున్నితంగా ప్రతిబింబించే శక్తి కవిత్వానికి ఉందని ఆయన అన్నారు.ఇంగ్లీష్ విభాగాధిపతి మోహన రాజు గారు మాట్లాడుతూ ఇంగ్లీషు సాహిత్యంలో కవిత్వానికి ప్రత్యేక స్థానం ఉందని, ప్రపంచ ప్రసిద్ధ కవులు తమ కవితల ద్వారా మానవ విలువలను, జీవన సత్యాలను ప్రతిబింబించారని వివరించారు. కవితలు మన ఆలోచనలకు లోతును, మనసుకు స్పర్శను కలిగిస్తాయని, విద్యార్థులు ఇంగ్లీషు కవితలను చదవడం ద్వారా తమ భావవ్యక్తీకరణ శక్తిని అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు. కవిత్వం ద్వారా భాషను సులభంగా నేర్చుకోవచ్చని, ఇది వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఎం.శ్రీనివాసరావు గారు, ఐక్యూఏసీ(IQAC) కోఆర్డినేటర్ డాక్టర్ డి.ఎస్.మాధవరావు గారు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు, కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా, విజయవంతంగా ముగిసింది.



**GDC- GAJAPATHINAGARAM**

**NEWS LATER -MARCH-2026**

# జాతీయ వ్యాకరణ దినోత్సవం (NATIONAL GRAMMAR DAY) ఘనంగా నిర్వహణ



**మీ24న్యూస్, మార్చి - 23** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గజపతినగరంలో ఇంగ్లీషు విభాగం ఆధ్వర్యంలో జాతీయ వ్యాకరణ దినోత్సవం (National Grammar Day)ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఇంగ్లీషు భాషలో వ్యాకరణ ప్రాముఖ్యత, భాషా శుద్ధి, సరైన వాక్య నిర్మాణం వంటి అంశాలపై విశేషంగా చర్చించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రావాడ సత్యనారాయణ గారు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంగ్లీషు భాషను సరిగ్గా అర్థం చేసుకోవడానికి మరియు సమర్థవంతంగా ఉపయోగించడానికి వ్యాకరణం అత్యంత కీలకమని తెలిపారు. సరైన వ్యాకరణం లేకుండా భాషా వ్యక్తీకరణ స్పష్టంగా ఉండదని, విద్యార్థులు ఇంగ్లీషు వ్యాకరణంపై పట్టు సాధించడం ద్వారా తమ కమ్యూనికేషన్ నైపుణ్యాలను మెరుగుపరచుకోవచ్చని అన్నారు. ఇంగ్లీషు విభాగం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని ఆయన అభిప్రాయపడ్డారు.ఇంగ్లీష్ విభాగాధిపతి మోహన్ రాజు గారు మాట్లాడుతూ ఇంగ్లీష్ గ్రామర్ అనేది భాషకు బలమైన పునాది అని, సరైన వ్యాకరణం ద్వారా మన భావాలను స్పష్టంగా, కచ్చితంగా వ్యక్తపరచవచ్చని వివరించారు. టెన్సులు, పార్ట్స్ ఆఫ్ స్పీచ్, వాక్య నిర్మాణం వంటి అంశాలపై పట్టు సాధించడం విద్యార్థుల భాషా అభివృద్ధికి అత్యవసరమని తెలిపారు. విద్యార్థులు రోజువారీ జీవితంలో ఇంగ్లీషు భాషను సరిగా ఉపయోగించడానికి వ్యాకరణంపై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. వ్యాకరణం నేర్చుకోవడం ద్వారా రచనా నైపుణ్యం, మాట్లాడే తీరు మరియు అర్థం చేసుకునే సామర్థ్యం పెరుగుతాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఎం. శ్రీనివాసరావు గారు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ డి.ఎస్. మాధవరావు గారు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు ఎం. శ్రీనివాసరావు గారు, మీ. భాను ప్రసాద్ రావు గారు, కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగి విజయవంతంగా ముగిసింది.

